ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు - ప్రభుత్వ సహాయ కార్యదర్శులు - సాధారణ పూల్ - శ్రీ పి.బి.వి. ఎస్.ఎస్.శివ కుమార్, విభాగాధికారి, సాధారణ పరిపాలన శాఖ - ప్రభుత్వ సహాయ కార్యదర్శి గా తాత్కాలిక ప్రాతిపదికన నియామకం - ఉత్తర్వులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్ సి - ఎఫ్) శాఖ

జి.ఓ.ఆర్.టి. సంఖ్య 1612 **తేది:24.07.2018.**

పరిశీలించండి:

జి.ఓ. ఎం. ఎస్. సంఖ్య.95, సాధారణ పరిపాలన (ఎస్ సి - ఎఫ్) శాఖ, తేది:18.07.2018.

<<<>>>

ఉత్తర్వు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 లో నిబంధన 10 (ఎ) క్రింద, శ్రీ పి.బి.వి.ఎస్. ఎస్.శివ కుమార్ విభాగాధికారి, సాధారణ పరిపాలన శాఖ వారిని ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి తక్షణం బదిలీ ద్వారా తాత్కాలికంగా ఈ క్రింద సవరించిన వేతన చెల్లింపు స్థాయి 2015 వేతన శ్రేణి నందు రూ. 46060-1270-49870-1360-53950-1460-58330-1560-63010-1660-67990-1760-73270-1880-78910-2020-84970 -2160-91450-2330-98440 ప్రకారం నియమించడమైనది. ఈ నియామకం పూర్తిగా తాత్కాలికం మరియు ఎటువంటి నోటీసులు లేకుండా, ఎటువంటి కారణాలు లేకుండా, ఏ సమయంలోనైనా ఆయనను పై పదవి నుంచి తిరిగి విభాగాధికారిగా నియమించే అధికారం ప్రభుత్వానికి కలదు.

2. పైన తెలిపిన పదోన్నతి తాత్కాలికమైనది మరియు గౌరవ భారత సర్వోన్నత న్యాయస్థానం, గౌరవ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, గౌరవ ట్రిబ్యునల్ వారి యొక్క తీర్పుల ఫలితానికి అనుగుణంగా, సహాయ విభాగాధికారి సీనియారిటీ పునఃపరిశీలనకు లోబడి ఉంటుంది.

3. పేరా (1) లో ప్రభుత్వ సహాయ కార్యదర్శి గా పదోన్నతి పొందిన విభాగాధికారి ప్రభుత్వ ఉత్తర్వులు అందిన 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో చేరాలి. 15 రోజుల నిర్దిష్ట కాల వ్యవధిలోపు పదోన్నతి పొందిన పదవిలో లో చేరకపోయిన లేదా సెలవుపై కొనసాగడం ద్వారా పదవిలో లో చేరటం తప్పించుకొన్నట్లైతే, అధికారి నియామకం దానంతటది రద్దు చేయబడుతుంది మరియు అభ్యర్థి యొక్క పేరు ఆమోదించిన అభ్యర్థుల జాబితా నుండి తొలగింపబడుతుందని భావించగలరు. జి.ఓ.ఎం.ఎస్. సంఖ్య 145, సాధారణ పరిపాలన (సేవలు-డి) శాఖ, తేది:15.06.2004 నిబంధనల ప్రకారం ప్రస్తుత ప్యానెల్ లో ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవి కి నియామక హక్కు కోల్పోతారు.

4. క్రింద తెలుపబడిన నియామకం జారీచేయడమైనది:

సాంఘిక సంక్షేమ శాఖ లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవి ని సాధారణ పరిపాలన శాఖ కు బదిలీ చేస్తూ, ఆ పదవిలో "ప్రభుత్వ సహాయ కార్యదర్శి గా పదోన్నతి పొందిన శ్రీ పి.బి.వి. ఎస్.ఎస్.శివ కుమార్ గారిని, నియమించడమైనది".

(త్రిప్పిచూడుము)

5. సాధారణ పరిపాలన శాఖ మరియు సాంఘిక సంక్షేమ శాఖ అవసరమైన తదుపరి చర్యలు తీసుకోగలరు.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి **ఉత్తర్వుల** మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

చిరునామా
శ్రీ పి.బి.వి. ఎస్.ఎస్.శివ కుమార్ విభాగాధికారి, సాధారణ పరిపాలన శాఖ
సాధారణ పరిపాలన / సాంఘిక సంక్షేమ శాఖ
సాధారణ పరిపాలన(ఎస్.యూ -1 / ఎస్.సి - డి) శాఖ
చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఇబ్రహీంపట్నం విజయవాడ.
సహాయ చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, సచివాలయము వెలగపూడి.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత సిబ్బంది
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది
ఎస్.ఎఫ./ ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఎస్.సి).